


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం18
డిసెంబర్ 2022



## పవన్‌పై నాగబాబు ఆసక్తికర వ్యాఖ్యలు

**హైదరాబాద్:** పవన్ కళ్యాణ్ ఇతర పార్టీలో చేరి ఉంటే ఏదో ఒక పదవి వచ్చి ఉండేదని మెగా బ్రదర్ నాగబాబు అన్నారు. అయితే పవన్ అలా చేయకుండా అవినీతిపరులను నిలదీయడానికే జనసేన పార్టీ పెట్టారని చెప్పారు. రాజకీయాల ద్వారా కోట్ల మందికి సాయం చేయవచ్చనే సంకల్పంతో పార్టీ పెట్టారని చెప్పారు. మనిషి ఎలా బతకాలన్నదానిపై పవన్ మంచి స్పీచ్ ఇచ్చాడని, ప్రతి మనిషికి ఓ లక్ష్యం ఉండాలని కోరుకుంటాడని నాగబాబు చెప్పారు. జనసేన అధినేత, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్‌పై రచయిత గణ రాసిన ది రియల్ యోగి పుస్తకావిష్కరణ సభలో నాగబాబు ఈ వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో

వివరాలు 2 లో..

## ప్రధాని మోదీ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న సీఎం జగన్..

20 సదస్సు సన్నాహాకాలపై చర్చ






## పుతిన్‌తో మోడీ సంభాషణలపై అమెరికా హర్షం

ఉక్రెయిన్‌తో యుద్ధం ముగించేందుకు చర్చలు, దౌత్య ప్రక్రియలే మార్గమన్న భారత ప్రధాని మోడీ వ్యాఖ్యలను స్వాగతిస్తామని అగ్రరాజ్యం అమెరికా తెలిపింది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో మోడీ శుక్రవారం టెలిఫోన్‌లో మాట్లాడిన విషయం తెలిసిందే. ఈ పరిణామాలపై అమెరికా స్పందించింది. ”ప్రధాని మోడీ మాటలను మేం పరిగణనలోకి తీసుకుంటాం. ఆయన సూచనలు ఆచరణలో అమలైనపుడు మేం వాటిని స్వాగతిస్తాం. రష్యాతో ఒప్పందాలపై ఇతర దేశాలు తమ సొంత నిర్ణయాలు తీసుకుంటాయి. కానీ, యుద్ధం ప్రభావాన్ని తగ్గించేందుకు మేం మాత్రం మిత్రదేశాలతో సమన్వయం  యుద్ధాన్ని ముగించాలంటూ మోడీ ఇచ్చిన పిలుపుపై మీడియా అడిగిన ప్రశ్నకు ఆయన ఈ విధంగా బదులిచ్చారు. ఇక రష్యా-ఉక్రయిన్ యుద్ధాన్ని ముగించడంలో భారత పాత్ర గురించి ప్రశ్నించగా.. ”యుద్ధాన్ని ముగించి శాంతి స్థాపనకు పాటుపడాలనే ఆసక్తి ఉన్న ఏ దేశమైనా.. ఉక్రెయిన్ మిత్ర దేశాలతో కలిసి పనిచేయాల్సిన అవసరం ఉంది” అని పటేల్ పేర్కొన్నారు. కాగా.. రష్యా, భారత్ దేశాధినేతల మధ్య ఈ ఏడాది ఐదు సార్లు టెలిఫోన్ చర్చలు జరిగాయి.

వివరాలు 2 లో..

# బయటివారికే పదవులా?..

## హైకమాండ్ తీరుపై భగ్గుమంటున్న సీనియర్లు



తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఒకదాని తర్వాత మరో సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. పార్టీకి చెందిన సీనియర్ నాయకులు 'అసలు కాంగ్రెస్' తామే అని పేర్కొంటూ కొత్త వివాదానికి తెరదీశారు. పార్టీని 'బయటి వ్యక్తులు' చేజిక్కించుకుంటున్నారని, తాము అనుమతించబోమని అంటున్నారు. తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా సీనియర్లంతా ఒక విధమైన తిరుగుబాటు లేవనెత్తుతున్నారు. అయితే.. ఇక్కడ రేవంత్?రెడ్డి పేరు ప్రస్తావనకు తీసుకురాకుండానే ఆయనను బయటి వ్యక్తిగా అభివర్ణిస్తున్నారు.

వివరాలు 2 లో..

## లోక్‌సభలో కేంద్రమంత్రి అబద్ధాలు..

### సభాహక్కుల ఉల్లంఘన తీర్మానం పెట్టాలన్న కేటీఆం



కేంద్రమంత్రి అబద్ధాలతో పార్లమెంట్‌ను తప్పుదోవ పట్టించారని మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ధ్వజమెత్తారు. కేంద్రమంత్రిపై లోక్‌సభలో సభా హక్కుల ఉల్లంఘన తీర్మానం పెట్టాలన్నారు. మన్సూక్ మాండవీయ చెప్పిన అబద్ధంతో తెలంగాణ ప్రజలు అయోమయానికి గురయ్యారని, వారి హృదయాన్ని గాయపరిచారని మండిపడ్డారు. ప్రజలను, దేశాన్ని

వివరాలు 2 లో..

## కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి ఊరట..!



వివరాలు 2 లో..

## సీఎం పదవి కోసం తేజస్వి

### 2025 వరకు వేచిచూడక్కర్లేదు: ప్రశాంత్ కిషోర్

**పట్నా:** రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ మరోసారి బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌కు వ్యతిరేకంగా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బీహార్ ముఖ్యమంత్రి పదవి కోసం ఆర్జేడీ అగ్ర నేత తేజస్వి యాదవ్ 2025 వరకు వేచి చూడాల్సిన అవసరం లేదని పీకే వ్యాఖ్యానించారు. ఆర్జేడీ, జేడీయూ సంకీర్ణ సర్కారులో అతిపెద్ద పార్టీ ఆర్జేడీయేనని, కాబట్టి



# బయటివారికే పదవులా?..



కాంగ్రెస్? హైకమాండ్? ఈ మధ్య ప్రకటించిన పలు పార్టీ పదవుల్లో తమకు సముచిత న్యాయం దక్కలేదని పార్టీకి చెందిన కొంతమంది సీనియర్? లీడర్లు మనస్తాపానికి గురయ్యారు. అందులో వరంగల్? జిల్లాకు చెందిన సీనియర్? లీడర్? కొండా సురేఖ బాహాటంగా తనకు అప్పగించిన పదవికి రాజీనామా చేశారు. ఇక ఆ తర్వాత పలువురు లీడర్లు ఒక్కొక్కరుగా తెరమీదకు వస్తూ తమకు సరైన అవకాశాలు ఇవ్వడం లేదని ఆరోపణలకు దిగుతున్నారు.ఇక.. ఇవ్వాల (శనివారం) హైదరాబాద్?లో రెండు గంటలపాటు జరిగిన భేటీలో కొత్త కమిటీలో కాంగ్రెసోళ్లకు జరిగిన 'అన్యాయం'పై పరిశీలించామని సీనియర్ నేత, సీఎల్పీ లీడర్? భట్టి విక్రమార్క అన్నారు. ఈ ప్రక్రియలో తన ప్రమేయం లేదని, తన అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోలేదని చెప్పారు. 'సేవ్ కాంగ్రెస్' ప్రచార నినాదంతో ముందుకు సాగాలని ఇవ్వాల జరిగిన సమావేశంలో సీనియర్? లీడర్లంతా తీర్మానించినట్టు ఆయన తెలిపారు. సీనియర్ నేతలను కించపరిచేలా, వారి పాత్రను హతమార్చేందుకు సోషల్ మీడియాలో పెద్దఎత్తున ప్రచారం జరుగుతోందని, దీనిని ఖండిస్తున్నట్టు చెప్పారు. కాగా, ప్రకటించిన 108 స్థానాల్లో 54 స్థానాలు టీడీపీ నుంచి వచ్చిన వారికే దక్కాయని మరో ముఖ్య నేత ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు.తెలంగాణలో కాంగ్రెస్? పార్టీని కాపాడుకునేందుకు యత్నిస్తుంటే వారిని కోవర్టులు అని ఎలా అంటారని మరో సీనియర్? నేత, ఎమ్మెల్యే జగ్గా రెడ్డి ప్రశ్నించారు. పీసీసీ, ఏఐసీసీ ఇన్‌చార్జిలు తమపై సోషల్ మీడియా దాడిని ఖండించలేదని మండిపడ్డారు. "నాలుగు పార్టీలు మారిన వారు కాంగ్రెస్?లోకి వచ్చి తాము ఎలా పనిచేయాలో చెప్పలేరని మరో నేత రాజనర్సింహ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక.. ఇంకో సీనియర్? లీడర్? అయిన మధు యాష్కీ ఈ పోరాటాన్ని 'నిజమైన కాంగ్రెస్‌మెన్ %ఎం% బయటి వ్యక్తులు'గా అభివర్ణించారు.కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా 'భారత్ జోడో యాత్ర' పాదయాత్ర చేస్తున్న తరుణంలో తెలంగాణలో పార్టీలో చిచ్చురేగి విభజనకు దారితీయడం వంటి ఘటనలు జరుగున్నాయి. గత నెలలో తెలంగాణలో రాహుల్? పాదయాత్ర చేస్తున్నప్పుడు సీనియర్ నేతలంతా కలిసి పాల్గొన్నారు. కానీ, అంతలోనే ఇట్లా జరిగిందనే వాదనలు వినిపిస్తున్నాయి.

## పవన్‌పై నాగబాబు ఆసక్తికర వ్యాఖ్యలు



**హైదరాబాద్:** పవన్ కళ్యాణ్ ఇతర పార్టీలో చేరి ఉంటే ఏదో ఒక పదవి వచ్చి ఉండేదని మెగా బ్రదర్ నాగబాబు అన్నారు. అయితే పవన్ అలా చేయకుండా అవినీతిపరులను నిలదీయడానికే జనసేన పార్టీ పెట్టారని చెప్పారు. రాజకీయాల ద్వారా కోట్ల మందికి సాయం చేయవచ్చనే సంకల్పంతో పార్టీ పెట్టారని చెప్పారు. మనిషి ఎలా బతకాలన్నదానిపై పవన్ మంచి స్పీచ్ ఇచ్చాడని, ప్రతి మనిషికి ఓ లక్ష్యం ఉండాలని కోరుకుంటాడని నాగబాబు చెప్పారు. జనసేన అధినేత, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్‌పై రచయిత గణ రాసిన ది రియల్ యోగి పుస్తకావిష్కరణ సభలో నాగబాబు ఈ వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో నాగబాబు ఈ పుస్తకాన్ని విడుదల చేశారు.'ది రియల్ యోగి' పుస్తకాన్ని చదివాను. రచయిత గణకి అభినందనలు. ఈ పుస్తకం ఏకబిగిన చదివించింది. శ్రీకాంత్ రిష అద్భుతమైన చిత్రాలు గీశారు. గణ అద్భుతంగా రాశారు. తెలుగులో ఇలాంటి ప్రయత్నం ఎవరూ చేయలేదు. ఒక కామన్ పాయింట్ ఆఫ్ వ్యూలో కళ్యాణ్ బాబు గురించి గణ అద్భుతంగా రాశారు. కళ్యాణ్ బాబు గురించి నేను ఏం అనుకుంటానో దగ్గరదగ్గరగా అలానే రాశాడు గణ. అందుకే ఈ పుసక్తం ఇంకా నచ్చింది. కళ్యాణ్ బాబు గ్రేట్ మోటీవెటర్. తన దగ్గర వున్నది ఇచ్చేయడమే కళ్యాణ్ బాబుకి తెలుసు. కళ్యాణ్ బాబు ఆలోచన ధోరణి చిన్నప్పటి నుండే భిన్నంగా వుండేది. సినిమాలకి రాకముందే కెరీర్‌ని ఎలా ప్లాన్ చేసుకుంటున్నావని అన్నయ్య అడిగితే.. 'క్యాలిటీగా వుండే సినిమాలు ఏడాదికి ఒకటో రెండో సినిమాలు చాలు' అన్నాడు. తను హీరో అయిన తర్వాత కూడా ఇదే పాటిస్తున్నాడు. ఎదుటి వాడు బాధలో వుంటే తను హాయిగా ఉండలేడు. 'రుద్రవీణ' అన్నయ్య చేసిన సూర్యం పాత్ర రియల్ లైఫ్‌లో కళ్యాణ్ బాబుది. 'సంపాదన నాకు తృప్తిని ఇవ్వడం లేదు. ఎదుటి వాడు బాధలో వుంటే నేను సంతోషంగా ఉండలేను' అని కామన్ మాన్ ప్రొటక్షన్ ఫోర్స్ పెట్టినపుడే చెప్పాడు. అప్పుడు ఏం చెప్పాడో ఇప్పుడూ అదే చెబుతున్నాడు. అప్పుడు ఎలా ఉన్నాడో ఇప్పుడూ అలానే వున్నాడు. మరో నాలుగు, నలభై ఏళ్ల తర్వాత కూడా అలానే ఉంటాడు.. దటీజ్.. పవన్ కళ్యాణ్ తన జీవితం పూలపాన్పు కాదు. తను రాజకీయాల్లోకి వచ్చింది పదవుల కోసం కాదు. లంచగొండి తనంతో సామాన్యుడిని ఇబ్బంది పెడుతున్న రాష్ట్రాన్ని నాశనం చేస్తున్న అవినీతి, లంచగొండి రాజకీయ నాయకుల మీద యుద్ధం చేయడానికి జనసేన పార్టీ పెట్టాడు. పైసా కూడా లేకుండా కట్టుబట్టలతో రోడ్డు మీద నిలబడిపోయే వ్యక్తిత్వం కళ్యాణ్ బాబుది. తన భవిష్యత్ గురించి ఆలోచన వుండదు. ఇవన్నీ ఒక యోగి, మానవునికి ఉండాల్సిన లక్షణమా అనవసరం. ఒక మనిషిగా కళ్యాణ్ బాబు నాకు చాలా నచ్చుతాడు. కళ్యాణ్ బాబులా వుండాలి కదా.. కానీ నేను అలా ఉండలేకపోతున్నానని చాలాసార్లు అనుకుంటాను. తన పిల్లలపై వున్న ఫిక్స్‌డ్ డిపాజిట్లు అన్నీ తీసేసి జనసేన పార్టీ పెట్టాడు. ప్రజలందరికీ పెద్ద ఎత్తున సేవ చేయాలని రాజకీయాన్ని వేదికగా ఎంచుకున్నాడు. తెలుగులో తను టాప్ హీరో. ఫైనాన్సియల్‌గా చూస్తే ఏమీ లేదు. కానీ ఒక మనిషిగా ఎవరూ అందుకోలేనంత ఎత్తులో ఉంటాడు. ఈ పుస్తకంలో గణ, కళ్యాణ్ బాబుని ఎక్కడా గాడ్లీ పర్సన్‌గా హైలెట్ చేయడానికి ప్రయత్నించలేదు. ఈ పుస్తకం ఎంత హిట్ అవుతుందో లేదో తెలీదు కానీ .. అందరూ ఒకసారి చదవాల్సిన పుస్తకం ఇది" అని నాగబాబు అన్నారు.ఈ కార్యక్రమంలో దర్శకులు మెహర్ రమేష్, బాబీ కొల్లి, తనికెళ్ళ భరణి, పుస్తక రచయిత గణ, శ్రీకాంత్ రిష, సాహి సురేష్, శైలా తాళ్లూరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న సీఎం జగన్..

వివిధ రాష్ట్రాల గవర్నర్లు, ముఖ్యమంత్రులు, కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లతో ప్రధాని నరేంద్ర మోదీ వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమావేశం నిర్వహించారు. జీ 20 సదస్సు సన్నాహాకాలపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. ఈ మేరకుముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి ప్రధాని వీడియో కాన్ఫరెన్స్‌కు సీఎం వైయస్.జగన్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సీఎస్ కెఎస్ జవహర్ రెడ్డి, డీజీపీ కేవి రాజేంద్రనాథ్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పూనం మాలకొండయ్య, రెవెన్యూ శాఖ (ఎక్సైజ్, వాణిజ్య పన్నులు) స్పెషల్ సీఎస్ రజత్ భార్గవ, ముఖ్యమంత్రి అదనపు కార్యదర్శి రేవు ముత్యాల రాజు, ముఖ్యమంత్రి సంయుక్త కార్యదర్శి నారాయణ భరత్ గుప్తా, ఇతర ఉన్నతాధికారులు ఉన్నారు.

## లోక్‌సభలో కేంద్రమంత్రి అబద్ధాలు.. సభాహక్కుల ఉల్లంఘన తీర్మానం పెట్టాలన్న కేటీఆర్



కేంద్రమంత్రి అబద్ధాలతో పార్లమెంట్‌ను తప్పుదోవ పట్టించారని మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ధ్వజమెత్తారు. కేంద్రమంత్రిపై లోక్‌సభలో సభా హక్కుల ఉల్లంఘన తీర్మానం పెట్టాలన్నారు. మన్సూక్ మాండవీయ చెప్పిన అబద్ధంతో తెలంగాణ ప్రజలు అయోమయానికి గురయ్యారని, వారి హృదయాన్ని గాయపరిచారని మండిపడ్డారు. ప్రజలను, దేశాన్ని తప్పుదోవ పట్టించినందుకు తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

బల్క్ డ్రగ్ పార్క్ ఇవ్వకుండా దేశానికి తీరని అన్యాయం చేశారని, రాజకీయాల కోసమే బీజేపీ ప్రాధాన్యం ఇస్తుందని మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. ఇదిలా ఉండగా.. లోక్‌సభ సమావేశాల్లో ఓ ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్‌తోపాటు హైదరాబాద్‌కు బల్క్‌డ్రగ్స్ పార్క్‌లను మంజూరు చేసిందని, ఇందుకు రూ.1,000 కోట్లు అవసరమని అంచనా వేశామని, తొలి విడతలో ఒక్కొక్కదానికి రూ.300 కోట్ల చొప్పున విడుదల చేస్తామని శుక్రవారం లోక్‌సభలో తెలిపిన మంత్రి మన్సుఖ్ మాండవీయ తెలిపారు. అయితే, లిఖితపూర్వక సమాధానంలో మాత్రం గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు బల్క్‌డ్రగ్ పార్క్‌ను మంజూరు చేసినట్టు పేర్కొన్నారు. కేంద్రం ఆడుతున్న అబద్ధాలు, రెండు నాల్కల ధోరణిపై తెలంగాణ సమాజం ఆగ్రహం వ్యక్తం చేస్తోందన్నారు.

## కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టులో ఊరట



**న్యూఢిల్లీ :** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. కేరళలోని వయనాడ్ నుంచి లోక్‌సభ సభ్యుడిగా ఎన్నికను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. రాహుల్ 2019 సార్వత్రిక ఎన్నికల్లో వయనాడ్ నుంచి ఎంపీగా గెలుపొందారు. రాహుల్ గాంధీ ఎన్నిక, కేరళ హైకోర్టు నిర్ణయాన్ని సవాల్ చేస్తూ సరితా ఎస్ నాయర్ 2019 అక్టోబర్ 31న సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. జస్టిస్ ఏఎస్ బోపన్న, జస్టిస్ దీపాంకర్ దత్తా బెంచ్ పిటిషన్‌ను కొట్టివేసింది. వయనాడ్, ఎర్నాకులం లోక్‌సభ ఎన్నికలను సవాల్ చేస్తూ ఆమె పిటిషన్ దాఖలు చేశారు.కోర్టులో గతంలో ఇచ్చిన ఆదేశాలపై జోక్యం చేసుకునేందుకు ఎలాంటి కారణాలు కనిపించడం లేదని, ఈ మేరకు స్పెషల్ లీవ్ పిటిషన్‌ను ధర్మాసనం కొట్టివేసింది. ఇదిలా ఉండగా.. కేరళలో సోలార్ స్కామ్‌కు సంబంధించిన రెండు క్రిమినల్ కేసుల్లో సరితా ఎస్ నాయర్ దోషిగా తేలారు. 2019లో వయనాడ్, ఎర్నాకులం లోక్‌సభ స్థానాల నుంచి పోటీ చేసేందుకు ఆమె నామినేషన్లు వేయగా.. అధికారులు తిరస్కరించారు. చీటింగ్ కేసుల్లో సరిత ఎస్ నాయర్ దోషి అని, అందువల్ల ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 8(3) ప్రకారం ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హురాలని కేరళ హైకోర్టు పేర్కొంది.

## సీఎం పదవి కోసం తేజస్వి 2025 వరకు వేచిచూడక్కర్లేదు: ప్రశాంత్ కిషోర్



**పట్నా:** రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ మరోసారి బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌కు వ్యతిరేకంగా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బీహార్ ముఖ్యమంత్రి పదవి కోసం ఆర్జేడీ అగ్ర నేత తేజస్వి యాదవ్ 2025 వరకు వేచి చూడాల్సిన అవసరం లేదని పీకే వ్యాఖ్యానించారు. ఆర్జేడీ, జేడీయూ సంకీర్ణ సర్కారులో అతిపెద్ద పార్టీ ఆర్జేడీయేనని, కాబట్టి ముఖ్యమంత్రి అయ్యే హక్కు తేజస్వికే ఉందని ఆయన పేర్కొన్నారు.నితీశ్ కుమార్ బీహార్ ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పుకుని తేజస్వి యాదవ్‌ను ముఖ్యమంత్రిని చేయాలని ప్రశాంత్ కిషోర్ సలహా ఇచ్చారు. దానివల్ల తేజస్వి యాదవ్‌కు వచ్చే ఎన్నికల నాటికి మూడేండ్ల పరిపాలన అనుభవం వస్తుందని, బీహార్ ప్రజలకు తేజస్వి పనితనాన్ని చూసి ఓటు వేసే అవకాశం లభిస్తుందని చెప్పారు.2020 శాసనసభ ఎన్నికల్లో బీహార్ అసెంబ్లీలోని మొత్తం 243 స్థానాలకుగాను ఎన్డీఏ కూటమి 125 స్థానాల్లో, మహా కూటమి 110 స్థానాల్లో గెలుపొందాయి. దాంతో ఎన్డీఏ నుంచి జేడీయూ నాయకుడు నితీశ్‌కుమార్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. అయితే ఆ తర్వాత నితీశ్ బీజేపీతో విభేదించి ఆర్జేడీతో జట్టు కట్టాడు. తేజస్వికి డిప్యూటీ సీఎం పదవి ఇచ్చాడు.అయితే పార్టీలుగా చూసినప్పుడు ఆర్జేడీ 75 సీట్లలో గెలిచి సింగిల్ లార్జెస్ట్ పార్టీగా నిలిచింది. నితీశ్ నేతృత్వంలోని జేడీయూ కేవలం 43 స్థానాలకే పరిమితమైంది. అయినా తక్కువ మంది ఎమ్మెల్యేలున్న నితీశ్ ముఖ్యమంత్రిగా, ఎక్కువ బలం ఉన్న ఆర్జేడీ నేత తేజస్వి ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం కరెక్టు కాదని ప్రశాంత్ కిషోర్ అభిప్రాయపడుతున్నారు.

## నేవీలోకి ఐఎన్ఎస్ మర్ముగోవా యుద్ధ నౌక

**న్యూఢిల్లీ:** మర్ముగోవా యుద్ధ నౌక.. ఆదివారం నౌకాదళంలోకి చేరనున్నది. ఇది పీ15 బ్రేవర్ క్లాసుకు చెందినది. ఈ నౌకలో అన్ని రకాల ఆయుధాలు, సెన్సార్లు ఉన్నాయి. ఎటువంటి సమయంలోనైనా దీన్ని ఆపరేట్ చేయవచ్చు అని కమాండర్ అన్షుల్ శర్మ తెలిపారు. యాంటీ ఎయిర్, యాంటీ సబ్‌మెరైన్ ఆయుధాలు ఈ షిప్‌లో ఉన్నట్లు ఆయన చెప్పారు. మిస్సైల్ వ్యవస్థ కూడా ఉన్నట్లు ఆయన వెల్లడించారు. హిందూ మహాసముద్రంలో రక్షణ, నౌకాదళ సత్తాను పెంచనున్నట్లు ఆయన తెలిపారు. ఐఎన్ఎస్ మర్ముగోవా.. సెకండ్ జనరేషన్‌కు చెందిన స్టీల్త్ గైడెడ్ మిస్సైల్ డెస్ట్రాయర్. ప్రాజెక్టు 15బీ కింద దీన్ని తయారు చేశారు. ప్రాజెక్టు 15బీ కింద మొత్తం నాలుగు నౌకల కోసం 2011లో కాంట్రాక్టు జరిగింది. అయితే గత ఏడాది ఐఎన్ఎస్ విశాఖపట్టణంను జలప్రవేశం చేశారు. గోవాలోని మర్ముగోవా సిటీ పేరును దీనికి పెట్టారు. మర్ముగోవా నౌక 163 మీటర్ల పొడుగు, 17 మీటర్ల వెడల్పు ఉంటుంది. ఇది సుమారు 7400 టన్నుల బరువు ఉంటుంది. దీని అత్యధిక వేగం 30 నాట్స్ అని ఇండియన్ నేవీ ఓ ప్రకనటలో తెలిపింది. భారత నౌకాదళానికి చెందిన వార్‌షిప్ డిజైన్ బ్యూరో దీన్ని డిజైన్ చేసింది. మజగాన్ డాక్ షిప్‌బిల్డర్స్ దీన్ని నిర్మించారు. విశాఖపట్టణం, మర్మగోవా, ఇంపాల్, సూరత్ నగరాల పేరు మీద నాలుగు విధ్వంసక యుద్ధ నౌకలను తయారు చేస్తున్న విషయం తెలిసిందే.

## మరమ్మతుల పనులకు జీఎస్టీ నుంచి మినహాయింపునివ్వాలి : హరీశ్‌రావు



**హైదరాబాద్ :** రాష్ట్రంలో మైనర్ ఇరిగేషన్ కింద 46వేల జలాశయాలు ఉన్నాయని, వీటి ద్వారా 25 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామని మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఈ ఏటా వీటి నిర్వహణ ఎంతో ముఖ్యమని, మరమ్మతు పనులను జీఎస్టీ నుంచి మినహాయింపునివ్వాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగిన 48వ జీఎస్టీ కౌన్సిల్ మీటింగ్‌లో మంత్రి హరీశ్‌రావు పాల్గొని, తెలంగాణ ప్రభుత్వం తరపున పలు విజ్ఞప్తులను కౌన్సిల్ దృష్టికి తీసుకువచ్చారు. జీఎస్టీ నుంచి మినహాయింపులు ఇవ్వాలని కోరారు. పీడీఎస్ (ప్రజా పంపిణీ వ్యవస్థ) సంబంధిత సేవలైన కస్టమ్ మిల్లింగ్, ట్రాన్స్‌పోర్ట్ సేవలకు జీఎస్టీ నుంచి మినహాయింపు ఇవ్వాలన్నారు. పేదలకు అందించే ఈ సేవలపై జీఎస్టీ వేయడంతో రాష్ట్ర ప్రభుత్వంపై భారం పడుతుందని, అందువల్ల మినహాయింపు ఇవ్వాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. బీడీల ఆకుపై పన్ను వేయడాన్ని వ్యతిరేకిస్తున్నామని, గిరిజన, పేద, మారుమూల ప్రాంతాలకు చెందిన ప్రజలు, ముఖ్యంగా మహిళలు ఎంతో మంది బీడీలు తయారీ చేస్తూ ఉపాధి పొందుతున్నారన్నారు.ఇప్పటికే కేంద్రం బీడీలపై 28 శాతం జీఎస్టీ వేయడం జరిగిందన్నారు. గతంలో తాము తీవ్రంగా వ్యతిరేకించామని, బీడీ ముడిసరుకు అయిన ఆకులపై ఇప్పుడు 18 శాతం జీఎస్టీ వేయడం పేదలు, గిరిజనుల ఉపాధి అవకాశాలు దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేశారు. టాక్స్ ఇన్ వాయిస్ రూల్స్ సవరణ ప్రపోజల్ స్వాగతిస్తున్నామని, అయితే దీనిపై ఉన్న సంశయాలను కౌన్సిల్ దృష్టికి తెస్తున్నామన్నారు. ముఖ్యంగా టెలికాం సేవలకు సంబంధించి, ట్రాయ్ రూల్స్‌తో కస్టమర్ అడ్రస్, పిన్ నెంబర్ పేటీఎం, మొబి క్విక్, బిల్ డెస్క్ తదితర ఆన్‌లైన్ వ్యాపార సంస్థల వద్ద ఉండే అవకాశం ఉండదని, దాంతో వినియోగదారులున్న రాష్ట్రాల ఆదాయం ఇతర రాష్ట్రాలకు వెళ్తుందన్నారు.దీన్ని దృష్టిలో పెట్టుకొని మార్పు చేయాలన్నారు. అయితే, మైనర్ ఇరిగేషన్, పీడీఎస్ సంబంధిత సేవలైన కస్టమ్ మిల్లింగ్, బీడీ ఆకులపై జీఎస్టీ నుంచి మినహాయింపులు ఇవ్వాలన్న తెలంగాణ విజ్ఞప్తిపై జీఎస్టీ పూర్తి పరిశీలన నిమిత్తం ఫిట్‌మెంట్ కమిటీకి జీఎస్టీ మండలి సిఫారసు చేసింది. టాక్స్ ఇన్ వాయిస్ రూల్స్ సవరణ అంశంపై తెలంగాణ ప్రభుత్వం లేవనెత్తిన అంశాలను పరిష్కరిస్తామని కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శి వెల్లడించారు. సమావేశంలో సీఎస్ సోమేశ్‌కుమార్. కమర్షియల్ టాక్స్ కమిషనర్ నీతూ ప్రసాద్, వాణిజ్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

## అధికార మదంతో అడ్డు అదుపు లేని అరాచకాలు

చిత్తూరు వైసీపీ నేతలు అధికార మదంతో అడ్డు అదుపు లేని అరాచకాలు చేస్తున్నారని టీడీపీ నేత, మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి మండిపడ్డారు. మాచర్ల ఘటనపై స్పందించిన ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ అన్నపూర్ణ లాంటి ఆంధ్రప్రదేశ్ ) రాష్ట్రాన్ని.. సీఎం జగన్ అరాచకాలకు అడ్డగా మారుస్తున్నారని విమర్శించారు. టీడీపీ ( కి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక ఓటమి భయంతోనే ప్రతిపక్షాలపై దౌర్జన్యాలు, దాడులు చేస్తున్నారని ఆరోపించారు. బీహార్‌ను బీట్ చేసేలా మొన్న పుంగనూరు.. నేడు మాచర్ల ఘటనలు ఉన్నాయన్నారు. ప్రజలు, ప్రతిపక్షం కన్నెర జేస్తే పాతాళానికి వెళ్లిపోతారన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖునీ చేసేలా పోలీసులు ప్రేక్షక పాత్ర వహించడం దారుణమన్నారు. మాచర్ల అల్లరి మూకలను వెంటనే అరెస్టు చేయాలని అమర్నాథ్ రెడ్డి డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్సీ కవితకు ఇండియన్ లైబ్రరీ కాంగ్రెస్ ఆహ్వానం



**హైదరాబాద్:** వచ్చేనెల 2, 3 తేదీల్లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కేరళలో పర్యటించనున్నారు. కేరళలోని కన్నూరులో జరుగనున్న ఇండియన్ లైబ్రరీ కాంగ్రెస్ లో పాల్గొననున్నారు. ఈ మేరకు ఇండియన్ లైబ్రరీ కాంగ్రెస్ ప్రతినిధులు కవితకు ఆహ్వానం పలికారు.జనవరి 2వ తేదీ సాయంత్రం జరగనున్న సాంస్కృతిక ఉత్సవాలకు కవిత ముఖ్య అతిథిగా హాజరవుతారు. 3వ తేదీన సంస్కృతిపై జరిగే చర్చలో పాల్గొంటారు. ఇండియన్ లైబ్రరీ కాంగ్రెస్ సమావేశాలను జనవరి 1న కేరళ ముఖ్యమంత్రి పినరాయి విజయన్ ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, తమిళనాడు, కర్ణాటక, బీహార్‌తోపాటు వివిధ రాష్ట్రాల నుంచి పలువురు ప్రముఖులు హాజరుకానున్నారు.

## నిరసన ప్రదర్శనలో రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ తో పాల్గొన్న రాష్ట్ర బిజెపి నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్




**యాదాద్రి వార్త మిర్రర్:**

భారత ప్రధాని నరేంద్ర మోడీ పై పాకిస్తాన్ అవమానకరమైన అసభ్యకరమైన వాక్యాలకు వ్యతిరేకంగా బిజెపి దేశ వ్యాప్త నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో హైదరాబాద్ బిజెపి పార్టీ చేపట్టిన నిరసన ప్రదర్శనలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ తో కలిసి నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఆలేరు నియోజకవర్గ బిజెపి నాయకులు సూదగాని హరి శంకర్ గౌడ్ మాజీ పార్లమెంటు సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ చింతల రామచంద్రారెడ్డి పొంగులేటి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జనగణనతో సగర సంఘటితాన్ని చాటుదాం

**రాష్ట్ర అధ్యక్షులు శేఖర్ సాగర్**

**యాదాద్రి వార్త మిర్రర్ :**



సగర సంఘం ముఖ్య నాయకుల సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు శేఖర్ సాగర్ ముఖ్య అతిథిగా హాజరై సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సగర కుల జనగణన పూర్తిచేసి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లక్షలాదిమంది సగరుల యొక్క సంఘటితాన్ని చాటుదామని అన్నారు అన్ని రంగాలలో వెనుకబాటుకు లోనవుతున్న సగర జాతి హక్కుల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమించాలని తెలిపారు తెలంగాణ రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సగరుల యొక్క జనగణనను పూర్తి చేసి త్వరలోనే రాష్ట్ర రాజధాని హైదరాబాదులో భారీ బహిరంగ సభ నిర్వహించుకుంటామని అన్నారు తమ జాతిని గుర్తించని ఏ రాజకీయ పార్టీకైనా రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తామని అన్నారు రాజకీయంగా తమ కులానికే ప్రాధాన్యత కల్పించిన రాజకీయ పార్టీలకే మద్దతు ఇవ్వనున్నట్లు ప్రకటించారు శేఖర్ సాగర్ ఈ కార్యక్రమంలో రాష్ట్ర సగర సంఘం నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన ఉద్యోగులను సన్మానించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, రాష్ట్ర అగ్రోస్ చైర్మన్



**- మిర్యాలగూడ వార్త మిర్రర్**

ఉద్యోగ పర్వంలో చేరిన ప్రతి ఒక ఉద్యోగికి పదవి విరమణ తప్పదని మిర్యాలగూడ శాసన సభ్యులు శ్రీ.నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. జాతీయ పెన్షనర్స్ డే ను పురస్కరించుకొని శనివారం మిర్యాలగూడ పట్టణములోని స్థానిక ఎన్ఎస్పీ క్యాంప్ లో గల రిటైర్డ్ ఉద్యోగుల సంఘ భవనం నందు వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తూ పదవి విరమణ పొందిన 7 గురు రిటైర్డ్ ఉద్యోగులు బండి నర్సిరెడ్డి, పుల్లయ్య, మట్టయ్య, లక్ష్మణ్, వీరారెడ్డి, భూపతి రెడ్డి, నర్సయ్య లను స్థానిక శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు , శాసన మండలి సభ్యులు మంకెన కోటిరెడ్డి , రాష్ట్ర అగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి శాలువాలు కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘ అద్యక్షులు బంటు శేషు, ప్రధాన కార్యదర్శి ముదిరేడ్డి సుధాకర్ రెడ్డి, కోశాధికారి వెంకట్ రెడ్డి, రిటైర్డ్ ఉద్యోగుల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన అమనగల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోట గిరి యాదవ్



**అమనగల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 17**

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ 9వ వార్డు కౌన్సిలర్ సోనా జైరామ్ కోడలు వివాహ వేడుకకి హాజరై వధువరులను ఆశీర్వాదించిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట గిరి యాదవ్ మరియు 8వ వార్డు కౌన్సిలర్ రాధమ్మ వెంకటయ్య, జైరాం, మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ చుక్కా నిరంజన్ గౌడ్, రూపం వెంకట్ రెడ్డి, బాలు, శ్రావణ్ తధితరులు పల్గొన్నారు.

# దేవరకద్ర బాలన్న మనోవంచ నెరవేరేలా అయ్యప్ప కటాక్షం కలగాలి

**ఎమ్మెల్యే ఈటెల రాజేందర్**

**యాదాద్రి వార్త మిర్రర్**



అంగరంగవైభవంయైవామియే శరణం అయ్యప్ప శరణుఘోషతో అడ్డకల్ మండల కేంద్రం మారుమోగింది, దేవరకద్ర నియోజక పరిధిలోని అడ్డకల్ మండల కేంద్రంలో బీజేపీ రాష్ట్ర నాయకులు దేవరకద్ర బాలన్న అంగరంగ వైభవంగా నిర్వహించారు. సుమారు 6000 పైచిలుకు హాజరైన అయ్యప్ప స్వాములు . ఈ దివ్య పదునెట్టాంబడి పూజకు ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ జాతీయ నాయకులు ఈటెల రాజేందర్ ఎమ్మెల్యే స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.

తదనంతరం భక్తులను ఉద్దేశించి రెండు నిమిషాలు ప్రసంగిస్తూ బాలన్న మనోవాంచ ఫలించెల అయ్యప్ప కటాక్షం కలగాలని కోరారు ఈ సందర్భంలో తెలంగాణ సగర సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర మాట్లాడుతూ ఇలాంటి దైవిక కార్యాన్ని నిర్వహించి ప్రజలందరికీ చూసే భాగ్యం కలిగించిన మన సగర దేవరకద్ర బాలన్న బాలకృష్ణ సగర కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సగర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరాక్క సత్యం ఆర్.బి.ఆంజనేయులు రామ్ సగర, కే.పి.రాములు గురుస్వాములు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మల్లి షార్ట్ ఫిలిం హీరోయిన్ త్రివేణి కి ఘనంగా సన్మానం

**దేవరకొండ డిసెంబర్ 17 వార్త మిర్రర్ ::**

స్థానిక దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనం లో మల్లి షార్ట్ ఫిలిం టీం ను దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ వారు హీరోయిన్ త్రివేణి డైరెక్టర్ భరద్వాజ్ కి దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్.వి.టి గౌరవ అధ్యక్షులు దేవేందర్ నాయక్ సభ్యులతో ఘనంగా శాలువ, మెమొంటో తో సత్కరించారు.. అనంతరం మాట్లాడుతూ, దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ క్రీడాకారులకు, కళాకారులకు ఎప్పుడు అండగా ఉంటుందని,దేవరకొండ నియోజకవర్గం గిరిజన, హరిజన ప్రాంతమైనప్పటికీ, క్రీడాకారులకు కళాకారులకు కొదవలేదని మరొక్కసారి త్రివేణి నిరూపించిందని వారు తెలిపారు. త్రివేణి దేవరకొండ స్పోర్ట్స్ సభ్యురాలు కావడం కూడా గర్వకారణం అని అన్నారు.ఈ షార్ట్ ఫిలిం కి 6 అవార్డ్స్ రావడం గర్వించదగ్గ విషయమని, ముందు ముందు గొప్ప స్థాయిలో ఎదగాలని కోరుకుంటూ అభినందించారు..మల్లి షార్ట్ చిన్న చిత్రానికి గాను 1 బెస్ట్ కాన్సెప్ట్,2 బెస్ట్ డ్రామా,3 బెస్ట్ డైరెక్టర్ ,4 బెస్ట్ యాక్టర్,5 బెస్ట్ సినిమా ఆటోగ్రాఫర్, 6 బెస్ట్ మ్యూజిక్, ఆరు అవార్డ్స్ రావడం గొప్ప విషయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, కౌన్సిలర్ జయప్రకాష్, ఉమా మహేష్ ,తాళ్ల సురేష్ ,పి జె శాంసన్, జే.చంద్రయ్య, పంతులాల్, కిషన్ లాల్, డాన్స్ మాస్టర్స్ క్రాంతి, కొండల్, రాక్ స్టార్ రమేష్ , జగన్, కరాటే మాస్టర్స్ శ్రీను, చైతన్య, సాయి, కుమార్, వంగురు వెంకటేశ్వర్లు ,సతీష్ గౌడ్, ఆంజనేయులు, వెంకటేష్, బాలు, శ్రీను ,అర్జున్, ప్రేమ్, క్రీడాకారులు




కళాకారులు తదితరులు పాల్గొన్నారు..

## పట్టణంలో అంతర్గత రోడ్ల నిర్మాణానికి కృషి



**-దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రమావత్ రవీంద్ర కుమార్**

**దేవరకొండ డిసెంబర్ 17 వార్త మిర్రర్ :**

పట్టణంలో అంతర్గత రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తానని దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శనివారం దేవరకొండ పట్టణంలోని 11వ వార్డులో రూ.50లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రోడ్డు పనులను నాణ్యతతో త్వరగతిన పూర్తి చేయాలని కోరారు.పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో రమావత్ ఉమెందర్,వేముల రాజు,ఎఇ రాజు,బోడ్డుపల్లి కృష్ణ,తిరపతయ్య,కుంభం నరేష్,సీతారాం,లక్ష్మణ్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.



## అమనగల్లు మున్సిపాలిటీ దంపింగ్ యార్డును పరిశీలించిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు



**బి ఆర్ ఎస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు డాక్టర్ పత్య నాయక్**

**అమనగల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 17**

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని గుబ్బంగుట్ట (బి సి) బిసి కాలనీ లో ఉన్నటువంటి డంపింగ్ యార్డ్ ద్వారా అక్కడ నివసిస్తున్న ప్రజలకు అదేవిధంగా పాఠశాల విద్యార్థులకు దాని ద్వారా వచ్చే విష గాలుల ద్వారా తీవ్రఅనారోగ్య ఇబ్బందులకు గురవుతున్నారు. కావున ఆమనగల్లు మున్సిపాలిటీశాఖ ప్రజల ఆరోగ్య రీత్య శ్రద్ధ వహించి ప్రజల నివాసాలకు దూరంగా డంపింగ్ యార్డ్ నిర్మిచాలని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కోరారు ఈ యొక్క డంపింగ్ యార్డ్ ను వెంటనే తొలగించాలని ఆమనగల్లు మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు డా"పత్యనాయక్ గ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆమనగల్లు వర్కింగ్ ప్రెసిడెంట్ చుక్క నిరంజన్ గౌడ్,రైతు సంఘం అధ్యక్షుడు రూపం వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు ఎంగలి రఘు, ఉప్పల రాములు, గాజుల శ్రీను , మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి ఏనుమల్ల రమేష్,కార్యదర్శి వడ్డెమోని శివకుమార్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు జంతుక కిరణ్, %ంషి% సెల్ అధ్యక్షుడు ల%శీ%డం యాదయ్య,జంతుక అల్లాజి,దేవేందర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## ప్రహరీ గోడపై అతికించిన పోస్టర్లు పాఠశాల విద్యార్థులకు ఇబ్బంది

**రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్**



బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా యువ మోర్చా అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు మున్సిపల్ కమిషనర్ కి ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడపై ఇతర మతస్తులు తమ యొక్క పోస్టర్లను అతికించడం జరిగింది ఈ పోస్టర్లు పాఠశాల విద్యార్థులకు ఇబ్బంది కలిగే విధంగా ఉన్నాయి అలాగే ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం ఇదే విషయాన్ని వినతి పత్రం ద్వారా తెలియజేయడం జరిగింది తక్షణమే కమిషనర్ ఈ విధంగా ప్రహరిగోడపై అతికించిన వారికి ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన వారికి జరిమానా విధించేలా చర్యలు తీసుకోవాలని బీజేవైఎం అధ్యక్షులు రాళ్లగూడం రామకృష్ణారెడ్డి కమిషనర్ ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేవైఎం ఉపాధ్యక్షులు క్యారగారి అరవింద్ అధికార ప్రతినిధి స్వీకరిత్ రెడ్డి శివ ముదిరాజ్ భరత్ ముదిరాజ్ మరియు తదితరులు పాల్గొన్నారు

## ఆలేరు బిజెపి కార్యాలయంలో బిజెపి రాష్ట్ర నేతలకు ఘన సన్మానం



**యాదాద్రి వార్త మిర్రర్**

ఆలేరు పట్టణ కేంద్రంలో శుభకార్యానికి విచ్చేసిన మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ సుదగాని హరిశంకర్ గౌడ్ వీరిని ఆలేరు బిజెపి నాయకులు బిజెపి కార్యాలయానికి ఆహ్వానించి శాలువాలతో సత్కరించి ఘన సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ అధ్యక్షులు బడుగు జాంగిర్ ఆలేరు అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్ ఆలేరు మున్సిపల్ కౌన్సిలర్ సంగు భూపతి మహిళా మోర్చా నాయకురాలు సముద్రాల కల్పన కురుమండ్ల లక్ష్మి చింతకింది కార్తీ బందెల సుభాష్ పగడాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

## 19 20 తేదీలలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలు జయప్రదం చేయండి



**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం**

**రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్**

**కొండ మల్లేపల్లి డిసెంబర్ 17 వార్త మిర్రర్ :**

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నల్గొండ జిల్లా మహాసభలు డిసెంబర్ 19,20 తేదీలలో కట్టంగూరు మండల కేంద్రంలో జరుగు మహాసభలు జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ పిలుపునిచ్చారు.. కొండమల్లేపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ కాలనీలో ఇళ్ళ స్థలాల సాధన కమిటీ సభ్యులతో మహాసభ కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో కంబాలపల్లి ఆనంద్ మాట్లాడుతూ ఇండ్ల స్థలాలు, సాగు భూముల కోసం భూస్వాముల అక్రమణకు గురైన ప్రభుత్వ భూములను ఆక్రమించడానికి హక్కుల సాధనకు పేదలు సిద్ధం కావాలని ప్రభుత్వం ఇచ్చేవరకు ఒత్తిడి పెంచే పోరాటాలకు కట్టంగూరు మండల కేంద్రంలో జరుగు మహాసభలు ఆందోళన పోరాట కార్యాచరణ రూపొందించుకోవడం మహాసభలో చర్చించుకుని మహాసభలో చర్చించుకుని భవిష్యత్ కార్యక్రమం నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు... ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి అన్నిమల్ల రాంబాబు,ఆర్ సత్యనారాయణ,కోటమ్మ,రాములమ్మ,అంజి తదితరులు పాల్గొన్నారు...

## భూగర్భ డ్రైనేజీ సమస్యపై అధికారులతో కలసి కార్పొరేటర్ పర్యటన

**రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్ :**

ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలో దుర్గ భవాని నగర్ కాలనీ నందు భూగర్భ డ్రైనేజీ సమస్యపై ఎల్.బి నగర్ బీజేపీ చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి జలమండలి మున్సిపల్ అధికారులతో కలసి పాదయాత్ర చేసినారు దుర్గ భవాని నగర్ కాలనీ రోడ్ నెంబర్ 7 భూగర్భ డ్రైనేజీ సమస్యను ప్రస్తుతం 4 అడుగులు ఉండడం వలన ప్రస్తుత జనాభా అనుసరంగా 8 అడుగులకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులను కోరారు అదే విధంగా మిగిలి ఉన్న సీసీ రోడ్లు పూర్తిచేయాలని కాలనీ వాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా వాటిని త్వరలోనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు చంపాపేట్ డివిజన్ పరిధిలో ప్రతి కాలనీ బస్తీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యం అన్నారు రాబోయే రోజుల్లో మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలతో చంపాపేట్ డివిజన్ ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జలమండలి అధికారులు డీ.జీ.ఎం సరిత మేనేజర్ రమ్య భారతి వర్క్ ఇన్స్పెక్టర్ రాజేందర్ శ్రీనివాస్ మున్సిపల్ అధికారులు ఏ.ఈ సురేష్ వర్క్ ఇన్స్పెక్టర్ రాజు కాలనీవాసులు దుర్గ భవాని నగర్ కాలనీ ప్రెసిడెంట్ రమేష్ రెడ్డి,వెంకట్ రాజేందర్ గౌడ్ యాదిరెడ్డి చంపాపేట్ డివిజన్ అధ్యక్షుడు పోరెడ్డి రవీందర్ రెడ్డి బిజెపి సీనియర్ నాయకులు అంజి అమిత్ సుమిత్ మరియు కాలనీవాసులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## 18 సంవత్సరాలు నిండని పిల్లలు కు పెళ్లి చేయడం చట్టరీత్యా నేరం దుబ్బాక శోభా వెంకటరెడ్డి

**చిట్యాల వార్తా మిర్రర్:**

చిట్యాల మండలము నేరడ గ్రామంలో శనివారం బాలల పరిరక్షణ కమిటీ సమావేశం సర్పంచ్ దుబ్బాక శోభ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింధి. అనంతరం సర్పంచ్ కమిటీనీ ఉద్దేశించి మాట్లాడుతూ బాల్య వివాహాలను రద్దు చేయాలని 18 సంవత్సరాల నిండని పిల్లలు కు పెళ్లి చేయడం చట్టరీత్యా నేరమని అన్నారు. బాల్యవిహాలను అరికట్టడం అందరి బాధ్యత అని బడి ఈడు పిల్లలను బడికి పంపడం తల్లిదండ్రుల బాధ్యత అని బాల కార్మికులుగా చేయకూడదని అన్నారు. ఆడపిల్లల నిష్పత్తి తగ్గుతుంది కాబట్టి రాబోయే కాలంలో చాలా సమస్యలు ఎదుర్కొనే అవకాశం ఉంది. ప్రతి స్కానింగ్ సెంటర్ పై ప్రత్యేక నిఘా పెట్టాలని లింగ నిర్ధారణ పరీక్షలు చేసి ఆడపిల్ల అని తెలియగానే కడుపులోనే నిర్ధాక్షిణ్యంగా చంపేయడం ఆడపిల్లలపై వివక్ష చూపడం జరుగుతుందని లైంగిక వేధింపులు ఆడపిల్లలపై అధికంగా జరుగుతున్నాయని వీటిని అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. నేటి బాలలని రేపటి పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత వారి హక్కులను భంగం కలవకుండా చూసే బాధ్యత బాలల పరిరక్షణ కమిటీ దే అని తెలిపారు. కమిటీ చైర్మన్ గా దుబ్బాక శోభా వెంకట్ రెడ్డి, కన్వీనర్లు కొమ్మోజు నాగరాణి, శ్రీరామోజు అలివేలు



మంగ, సభ్యులు సుజాత, కొమ్మూరు జ్యోతి,ఏఎన్ఎం వసంత,వడ్డేపల్లి నాగమణి తదితరులు పాల్గొన్నారు
విజయ, ఆశా వర్కర్లు వడ్డగాని సైదమ్మ, బొల్లోజు

## 5000 ఆర్థిక సహాయం అందజేసిన శేపురి రవీందర్



**చిట్యాల వార్తా మిర్రర్:**

చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామం కి చెందిన కోరబోయిన వెంకటేష్ తండ్రి కోరబోయిన బజార్ శివైక్యం పొందారు. ఇది తెలుసుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు శేపూర్ రవీందర్ భౌతిక కాయానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. వీరితోపాటు బిజెపి ఏ సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాస శ్రీనివాస్, బిజెపి ఎస్సీ మోర్చా నకిరేకల్ కన్వీనర్ కోరబోయిన లింగస్వామి, బిజెపి నాయకులు ఉయ్యాల లింగస్వామి,బూత్ అధ్యక్షులు ఈదుల పవన్, చింతకాయల రాము, కురుపటీ యాదయ్య, చిట్యాల పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్ మరియు తదితరులు పాల్గొన్నారు

## బాల్యవివాహాలను అరికట్టాలి జనగాం రవీందర్ గౌడ్



**చిట్యాల వార్తా మిర్రర్ :**

చిట్యాల మండలం తాళ్ల వెల్లంల గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు కార్యక్రమానికి సర్పంచ్ జనగాం రవీందర్ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి అనంతరం మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులుగా తీర్చిదిద్దడంలో నేటి సమాజంలో అందరి బాధ్యత ఆడపిల్లల పట్ల వివక్ష చూపరాదు 18 సంవత్సరాలు నిండని బాలల వివాహాలను అరికట్టాలని అన్నారు స్కానింగ్ సెంటర్ల పై నిగా పెట్టలని స్కానింగ్ చేసి కడుపులో ఉండగానే ఆడపిల్ల అని తెలియగానే చంపేయడం బృణా హత్యలు చట్టరీత్యా నేరమని గుర్తు చేశారు సంతానం లేని తల్లిదండ్రులు చట్టబద్ధత అయిన దత్తత తీసుకోవాలని ఆడపిల్లలు అన్ని రంగాలలో ఉండాలని ఆడపిల్లలను ముందుంచే ప్రయత్నం కమిటీ చేయాలని తెలియజేశారు. బాలల పరిరక్షణ కమిటీ చైర్మన్గా జనగాం రవీందర్ గౌడ్,ఎంపీటీసీ వడ్డేపల్లి లక్ష్మయ్య,కన్వీనర్లు జంపాల నాగమణి,కొమ్మనపల్లి రేణుక, సభ్యులు శైలజ, నల్లబెల్లి రజిత, నారగోని సైదులు,జోగు లావణ్య, పామనగుల అంజయ్య,ఖర్జూర మల్లారెడ్డి, బత్తుల శిరీష,బత్తుల ధనలక్ష్మి,గునుగంటి కుమారస్వామి, రమేష్,ఎస్.కె నజీర్ తదితరులు పాల్గొన్నారు

## 2200 కోట్ల ఫీజురియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వ బొమ్మ దగ్ధం ::: ఏబివిపీ



**దేవరకొండ డిసెంబర్ 17 వార్త మిర్రర్ :**

దేవరకొండ శాఖ ఏబీవిపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యలమల గోపీచంద్ ఆధ్వర్యంలో స్థానిక బస్ స్టాండ్ ముందు రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు...

ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యలమల గోపీచంద్ మాట్లాడుతు 1200 మంది విద్యార్థుల ఆత్మ పునదుల పై ఏర్పరచుకున్న తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులను విద్యకు దూరం చేసే ఆలోచనలతో ఈ రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని,సుమారు 2200 కోట్ల ఫీజురియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయని కారణంగా నిరుపేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందుల గురవుతున్నారు..తక్షణమే ఈ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయాలని అదేవిధంగా సంక్షేమ హాస్టల్లో మౌలిక వసతులు కల్పించాలని ఎస్సీ ఎస్టీ బిసి విద్యార్థులకు సంక్షేమ హాస్టల్లో నిర్మించాలని లేకుంటే రానున్న రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు..

ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ రాకేష్ సోషల్ మీడియా అంకుర్రి శ్రీకాంత్,ఉప కార్య దర్శి మధు,రాము,కార్తీక్,అజయ్, ఇమ్రాన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి 18వ మహాపడి పూజా కార్యక్రమం లో.ముద్దగౌని లక్ష్మీ ప్రసన్నగౌడ్



**రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్**

మహేశ్వరం నియోజకవర్గం జిల్లెల్లగూడ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు శ్రీ ముద్దగౌని రమేష్ గౌడ్ గురుస్వామి గారి ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి వారి 18వ మహాపడి పూజా కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ మహా పడిపూజా కార్యక్రమంలో బి ఎన్ రెడ్డి నగర్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్ పాల్గొని శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి వారిని దర్శించుకొవడం జరిగింది . ఈ పూజా కార్యక్రమంలో ముద్దగౌని మధు శివ సాయి ధనపాల్ మంజుల శ్రీశైలం బొబ్బిలి కిరణ్ గౌడ్ గురుస్వామి తదితరులు పాల్గొన్నారు..

## ఉప్పల్ బగాయత్ సమస్యలపై ప్రత్యేక దృష్టి



**ఉప్పల్,వార్త మిర్రర్,డిసెంబర్17:**

ఉప్పల్ బాగాయత్ లో నెలకొన్న సమస్యలు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,తాగునీటి సమస్యపై ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డికి భగత్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం వినతిపత్రం సమర్పించారు.ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి వెంటనే సంబంధిత హెచ్ఎండిఏఈఈ.,జల మండలి ఎం.డితో మాట్లాడి,ఎండి జలమండలి అధికారులను పంపించగా శనివారం ఉప్పల్ ఎమ్మెల్యే నివాసంలో జలమండలి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఉప్పల్ నియోజకవర్గంలో నెలకొన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, త్రాగునీటి,కనెక్షన్లు సమస్యలను ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా పరిష్కరించాలని, ఉప్పల్ బాగాయత్ హెచ్ఎండిఏలో మంచినీటి కనెక్షన్లు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జలమండలి జనరల్ మేనేజర్ సంతోష్ కుమార్ డీజీఎం రజనీకాంత్ రెడ్డి,ఏ.ఈ. ఆసిఫ్ అలీ,ఉప్పల్ బాగాయత్ ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ మేకల మధుసూదన్ రెడ్డి, ముఖ్య సలహాదారులు గోనే అర్జున్ రెడ్డి,టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు గడ్డం రవి కుమార్,గంగిడి కృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**బిజెపి నాయకులు ఉప్పల లింగస్వామి**

**యాదాద్రి వార్త మిర్రర్:**

సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన పెళ్లి సుధాకర్ ఉదయం అనారోగ్యంతో మరణించారు వారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన బిజెపి నాయకులు ఉప్పల లింగస్వామి నిరుపేద కుటుంబం అయినా మృతుని కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ భూపని బలరం తదితరులు పాల్గొన్నారు

## గణితంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేత



**చిట్యాల వార్తా మిర్రర్:**

నల్లగొండ గణిత శాస్త్ర ఫోరం ఆధ్వర్యంలో మండల స్థాయి గణిత శాస్త్ర పోటీ పరీక్షను చిట్యాల మండల కేంద్రములో శనివారం నాడు నిర్వహించడం జరిగింది. ఈ పోటీ పరీక్షలో పలు గ్రామాలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు ఈ ప్రతిభా పరీక్షలో ఇంగ్లీష్ మీడియం నుండి సాయి మోహంత్ (వెలిమినేడు),ఐరగదిండ్ల మాన్యత, మిరియాల శ్రీనిధి (నేరడ), తెలుగు మీడియం నుండి ఎం దివ్య (వనిపాకల) డి శ్రావణి ఎస్కే ఫాతిమా (చిట్యాల) విరు ఉత్తమ ప్రతిభ కనబరిచారు విరిని జిల్లాస్థాయికి ఎన్నుకోవడం జరిగింది ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతుల ను గుండ్రంపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ నర్సింగరావు చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్న కాపర్తి, చిట్యాల ప్రధానోపాధ్యాయులు రాధిక,బాలయ్య, టిఎంఎఫ్ జిల్లా బాధ్యులు డి స్వామి,వి. రామ్ భూపాల్,జి రామిరెడ్డి,దాసరి శ్రీరాములు,జి రవీందర్ రెడ్డి,ఎమ్ శ్రీనివాసులు,అశ్రఫ్ అలీ సి.ఆర్.పి లు తదితరులు పాల్గొన్నారు.

### వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వై ఎస్ షర్మిల 49వ

# పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించిన మండల పార్టీ నాయకులు

**ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి షర్మిలమ్మకు శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర నాయకుడు రాధారెడ్డి**

**వార్త మిర్రర్ ప్రతినిధి సూర్యాపేట జిల్లా డిసెంబర్ 17**

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని టౌన్ హాల్ నందు వైయస్సార్ తెలంగాణ పార్టీ హుజూర్ నగర్ మండల అధ్యక్షుడు సుతారి శ్రీనివాసరావు మరియు మండల రైతు సంఘం అధ్యక్షుడు మర్రి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిలమ్మ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైఎస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర నాయకులు చనపాటి రాధారెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ వైయస్సార్ షర్మిలమ్మ 49వ పుట్టినరోజు సందర్భంగా ఆమెకు ఆయురారోగ్యాలను ప్రసాదిస్తూ తెలంగాణ రాష్ట్రానికి కాబోయే మహిళా ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయాలని రాజన్న సంక్షేమ పాలన తెలంగాణలో తేవాలని ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతుందని ఆశిస్తూ ఆమెకు నిండు నూరేళ్లు భగవంతుని ఆశీస్సులు ఉండాలని కోరుకుంటూ హుజూర్ నగర్ నియోజకవర్గ ప్రజలందరి తరపున పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మఠంపల్లి




మండల అధ్యక్షుడు బలుసు పాటి రవి మేళ్లచెరువు మండల అధ్యక్షుడు షాగం రెడ్డి కోటిరెడ్డి మరియు శాగూర్ మహిళా నాయకురాలు యశోద తదితరులు పాల్గొన్నారు

# మైహోమ్ సిమెంట్స్ అక్రమ నిర్మాణాలు సీజ్

**నిర్మాణ అనుమతులు లేవంటూ మైహోం సిమెంట్స్ నూతన ప్లాంట్ యూనిట్-4 పనులను నిలిపివేసిన పంచాయతీరాజ్ శాఖ అధికారులు.**
**గతంలో రెండుసార్లు నోటీసులు ఇచ్చినా పట్టించుకోని మైహోమ్ యాజమాన్యం.**
**జిల్లా పంచాయతీ రాజ్ అధికారి ఆధ్వర్యంలో దాడులు.**
**యూనిట్-4 నిర్మాణ పనులు నిలిపివేసినట్లు అధికారులకు లిఖితపూర్వక సమాధానం సమర్పించిన మైహోమ్ యాజమాన్యం .**
**అక్రమ నిర్మాణాలు జరుగుతున్న ప్రదేశం వద్దకు మీడియాను అనుమతించని మైహోమ్ యాజమాన్యం. విలేకర్లపై దురుసు ప్రవర్తన.**
**దాడుల అనంతరం మీడియాకు వివరాలు వెల్లడించిన డిపివో యాదయ్య.**

**వార్త మిర్రర్ ప్రతినిధి సూర్యాపేట జిల్లా డిసెంబర్ 17**

హుజూర్ నగర్ నియోజకవర్గంలో

మేళ్లచెరువు:- మైహోమ్ సిమెంట్స్ అక్రమ నిర్మాణాలపై పంచాయతీరాజ్ శాఖ అధికారులు కొరడా ఝులిపించారు. సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండల కేంద్రంలో పంచాయతీరాజ్ శాఖ జిల్లా అధికారులు, రెవిన్యూ అధికారులు సంయుక్తంగా మైహోమ్ సిమెంట్ పరిశ్రమ అక్రమ నిర్మాణాలపై శనివారం దాడులు నిర్వహించి పలు నిర్మాణ పనులను సీజ్ చేశారు.మైహోమ్ సిమెంట్స్ నూతన ప్లాంట్ యూనిట్-4 కట్టడాలకు నిర్మాణ అనుమతులు లేవంటూ నిర్మాణ పనులను నిలిపివేశారు.లేఅవుట్, డిటిసిపి అప్రూవల్ లేకుండా చేపడుతున్న నిర్మాణ పనులకు గతంలోనే రెండుసార్లు పనులు నిలిపివేయాలంటూ నోటీసులు జారీ చేశారు. పరిశ్రమ నిర్మాణాలకు సంబంధించిన పూర్తి అనుమతులు తీసుకొని తదుపరి నిర్మాణాలు చేపట్టాలంటూ సూచించారు. అయితే గ్రామపంచాయతీ నోటీసులు లెక్కచేయని మైహోమ్ యాజమాన్యం తీరుపై ఆగ్రహించిన జిల్లా పంచాయతీరాజ్ శాఖ యంత్రాంగం సుమారు 20 మంది అధికారులు, సిబ్బందితో శనివారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు మైహోమ్ సిమెంట్ పరిశ్రమలో దాడులు



నిర్వహించారు.ఐదు గంటల సోదాల అనంతరం బయటకు వచ్చిన అధికారులు మీడియాకు వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా డిపిఓ యాదయ్య మాట్లాడుతూ మై హోమ్ సిమెంట్స్ నూతన ప్లాంట్ యూనిట్ -4నకు సంబంధించిన నిర్మాణాలను పూర్తిగా నిలిపివేసినట్లు తెలిపారు. మైహోమ్ యాజమాన్యం నుండి లిఖితపూర్వకంగా పనులు నిలిపివేసినట్లు వివరణ తీసుకున్నామన్నారు. మైహోమ్ యాజమాన్యం నిర్మాణ అనుమతులు, డిటిసిపి, రెవిన్యూ, గ్రామపంచాయతీ అనుమతులు లేకుండా భారీ కట్టడాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.గతంలోని మైహోం అక్రమ నిర్మాణాలపై స్థానికుల నుండి పెద్ద ఎత్తున ఫిర్యాదులు వచ్చాయని, పలుమార్లు పనులు నిలిపివేయాలని మైహోం యాజమాన్యాన్ని ఆదేశించినా మైహోమ్ యాజమాన్యం తీరు మార్చుకోకపోవడంతో పనులను నిలిపివేసినట్లు తెలిపారు. నిర్మాణ ప్రదేశం పై పలు వివాదాలు ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ కు నివేదించనున్నట్లు డిపిఓ తెలిపారు. భూ వివాదంపై రెవిన్యూశాఖ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించినట్లు తెలిపారు. అపార్ట్మెంట్ల నిర్మాణ పనులు కూడా పూర్తిగా నిలువుదల చేసినట్లు తెలిపారు. ఇప్పటికే 400 ఎకరాల్లో మై హోమ్ సిమెంట్స్ నిర్మించుకున్న కట్టడాలకు పూర్తిస్థాయిలో గ్రామపంచాయతీ పన్ను చెల్లించడం లేదన్న ఫిర్యాదులపై స్పందించిన డిపిఓ మైహోమ్ సిమెంట్స్ పూర్తి నిర్మాణాలపై రివిజన్ చేపట్టి పూర్తిస్థాయిలో గ్రామపంచాయతీ పన్ను వసూళ్లకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. మై హోం సంస్థ గ్రామపంచాయతీ పన్ను చెల్లింపులు,లేఅవుట్ ద్వారా గ్రామ పంచాయతీకి కేటాయించిన భూమికి సంబంధించిన రిపోర్టును అందజేయాలని పంచాయతీ కార్యదర్శిని డీపీవోఆదేశించారు.ఈ సోదాల్లో డిఎల్ పిఓ సాంబిరెడ్డి, ఎంపీడీవో ఇస్సాకు హుస్సేన్ మేళ్లచెరువు,మఠంపల్లి ,పాలకీడు, హుజూర్నగర్ మండలాల ఎంపీఓలు, రెవిన్యూ






ఇన్స్పెక్టర్ వాసదేవరావు, గ్రామపంచాయతీ కార్యదర్శి నారాయణరెడ్డి, అధికారులు బ్రహ్మారెడ్డి, రవి, రాంబాబుతో పాటు 20 మంది సిబ్బంది పాల్గొన్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకున్న ఎస్సై సురేష్ మేళ్లచెరువు పోలీస్ స్టేషన్ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

**మీడియాను అడ్డుకున్న మైహోమ్ యాజమాన్యం**

అక్రమ నిర్మాణాలపై దాడులు నిర్వహించిన వార్తను కవర్ చేసేందుకు వెళ్లిన మీడియాను మైహోం యాజమాన్యం అడ్డుకుంది. విలేకరులతో మై హోమ్ యాజమాన్యం దురుసుగా ప్రవర్తించింది. మా పనులు నిలిపివేస్తే మీడియాకు ఎందుకు అంత అత్యుత్సాహం అంటూ అసభ్య పదజాలంతో దూషించారు. ఓవర్గం మీడియాను మాత్రమే లోపలికి అనుమతి ఇస్తామంటూ మైహోమ్ యాజమాన్యం తెలపడం కోసం మెరుపు.అధికారులు అంగీకరించినా మై హోమ్ యాజమాన్యం విలేకర్లను లోపలికి అనుమతించలేదు. దాడులు అనంతరం డిపిఓ యాదయ్య గ్రామపంచాయతీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు.

## ఆర్థిక సాయం అందించిన కాంగ్రెస్ నాయకులు..



**సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్**

మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో అత్యంత పేద కుటుంబం ఇల్లు కూడా లేని ఆర్థిక స్తోమత లేక కడుపేదరికంలో ఉంటూ తీవ్ర అనారోగ్యంతో మృతి చెందిన వయసు 35 సంవత్సరాలు అంత్యక్రియల సహాయర్థముగా కార్యకర్తల సహకారంతో రూ.8000 భార్య ఇద్దరు పిల్లలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్థిక సాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,మందుగుల బాలకృష్ణ,మహమ్మద్ అక్బర్ ఆలీ,రాసమల్ల యాదయ్య, ఏపూరి సతీష్,జక్కిడి చంద్రారెడ్డి,ఎర్రోళ్ల లింగస్వామి, చిలువేరు కృష్ణ,మాజీ ఉపసర్పంచ్ మైలారం రాములు, వార్డ్ మెంబర్ ఎండి ముస్తఫా ఖాన్,రాచకొండ రమేష్ బాబు,యూత్ కాంగ్రెస్ నాయకులు అందే నరేష్ యాదవ్,జక్కల శ్రీశైలం, గుండమల్ల మల్లేష్,బైకని నరేందర్,చెక్క కిరణ్,మీనుగు గోపాలు,కిష్టం దశరథ, బోయి నరసింహ, అబ్బనగోని వంశీ, బోయిని యాదయ్య,జక్క నాగ భూషణం,మమ్మద్ ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు

## బుగ్గ తండా కాచరాజుపల్లి గ్రామాలలో అటవీ శాఖ భూములను పరిశీలించిన జాయింట్ కలెక్టర్



**చందంపేట డిసెంబర్ 17 వార్త మిర్రర్**

ఉమ్మడి చందంపేట, నేరేడుగోమ్ము మండలాలలో ఉన్న ఫారెస్ట్ భూములలో గత కొన్ని సంవత్సరాలుగా బుగ్గ తండా,కాచరాజు పల్లి ఆయా గ్రామల్లో ఉండే గిరిజనులు సాగు చేసుకుంటున్నా భూమిని ఇటీవల కాలంలో అటవీశాఖ అధికారులు అక్రమంగా ఆక్రమించుకొని ప్రకృతి వనాలను గా మార్చారు. సంవత్సరాల తరబడి సాగు చేసుకుంటున్న భూమిని అటవీశాఖ అధికారులు ఆక్రమించుకోవడం వల్ల గిరిజనులు పెద్ద ఎత్తున ధర్నాలు చేసి తమ భూములు తమ కావాలని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.. వాటిలో భాగంగా శనివారం నాడు నల్లగొండ జిల్లా జాయింట్ కలెక్టర్, డిటిడబ్లుఓ, ఎఫ్ డి ఓ, ఎఫ్ ఎస్ ఓ, దేవరకొండ ఆర్డిఓ లు రైతులు సాగు చేసుకుంటున్నటువంటి భూమిని పరిశీలించి వారికి సమన్వయం జరిగేలా చేస్తామని అధికారులు బుగ్గ తండ సర్పంచ్ పాపా నాయక్, ఎంపీటీసీ బిక్కు నాయక్,నాగు నాయక్,బాలు సమక్షంలో హామీ ఇచ్చారు.

## తెలంగాణ రాష్ట్ర రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనానికి కోరుట్లలో భూమి పూజను చేసిన కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు.



**వార్త మిర్రర్ ప్రతినిధి కోరుట్ల 17.**

సంఘ భవన నిర్మాణానికి కావాల్సిన అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని ఎమ్మెల్యే గారు కమిటీ వారికి తెలియజేయడం జరిగింది

ఎమ్మెల్యే తల్లిదండ్రులు కల్వకుంట్ల పాపారావు సత్యమ్మ జ్ఞాపకార్థం పెన్షనర్స్ సంఘం వారికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అన్నం అనిల్ , మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ , ఎస్ టి ఓ లావణ్య , మరియు ఇతర కౌన్సిలర్లు, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్య నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ మండల కోశాధికారి గా దుబ్బాక నవీన్.



**సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్**

మండల కేంద్రంలో బిఎస్పి పార్టీ మండల కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మండల కోశాధికారిగా దుబ్బాక నవీన్ ని ఎన్నుకున్నారు,అలాగే మండల కార్యదర్శిగా చిరగోని మహేష్ యాదవ్ ని నియమించారు.అనంతరం వారు మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన నియోజకవర్గ ఇన్చార్జ్ ఆందోజ్ శంకరాచారి నియోజకవర్గ అధ్యక్షులు ఏర్పుల అర్జున్ కి ధన్యవాదాలు తెలిపారు.మా వంతు మునుగోడు స్థాయిలో పార్టీ బలోపేతానికి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల వెంకటేష్, కత్తుల నరసింహ,ఈసం సోమేష్,గోస్కొండ రవి, మర్రిగూడ మండల అధ్యక్షుడు గిరి,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## బయో డీజిల్ దుర్వాసనతో ప్రాణాలు పోయేటట్లు ఉంది..




**బిపంచాయతీ కార్యదర్శి కి యువకులు వినతి.**

**సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్**

బయో డీజిల్ దుర్వాసనతో గ్రామ ప్రజల ప్రాణాలు పోయేటట్లు ఉన్నాయని పంచాయతీ కార్యదర్శికి నారాయణపురం యువకుల ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం మాట్లాడుతూ బయో డీజిల్ పరిశ్రమ ద్వారా వస్తున్నటువంటి కాలుష్యం నివారించండి రాత్రి సమయంలో ఈ వాసన వల్ల చాలా ఇబ్బందులు జరుగుతున్నాయి అన్నారు ప్రజల ప్రాణాలకు ఈ దుర్వాసన వల్ల హాని జరిగే పరిస్థితి ఉందని పేర్కొన్నారు తక్షణమే ఈ కాలుషాన్ని నివారించాలని వివరణ ఇచ్చారు లేదంటే యువకులం పెద్దఎత్తున ఉద్యమం చేసే పరిస్థితి నెలకొల్పుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్స్ చెర్కుపల్లి భాస్కర్,నేర్లకంటి నాగరాజు, చెరుకుపల్లి శ్రీకాంత్, జనగాం సంజీవ, వడ్డేపల్లి పవన్, చేరుకుపల్లి శివ,చేరుకుపల్లి అశోక్,రెవనపల్లి కిరణ్,రాంచరణ్ తదితరులు పాల్గొన్నారు

## నిలువ నీడ లేని నిరుపేద కుటుంబానికి..తల్లి ని కోల్పోయిన చిన్నారికి ఎమ్మెల్యే సైదిరెడ్డి భరోసా



**వార్త మిర్రర్ ప్రతినిధి డిసెంబర్ 17**

హుజూర్ నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి శనివారం క్యాంప్ ఆఫీసులో హుజూర్ నగర్ కి చెందిన నిరుపేద కుటుంబానికి బ్రతుకు భరోసా కల్పించారు, శస్త్ర చికిత్స వికటించి ప్రాణాలు కోల్పోయిన... తల్లిని కోల్పోయిన చిన్నారిని చూసి చెల్లించి బాధాతప్త హృదయంతో చిన్నారికి ఆర్థిక సహాయం చేసి ఓదార్చారు. నిలువ నీడను కూడా కోల్పోయిన ఆ కుటుంబానికి తప్పకుండా ఇంటిని మంజూరు చేపించి ఆదుకుంటామని బ్రతుకు భరోసాను కల్పించారు

హుజూర్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ప్రతి పేద నిరుపేద ఇంటి పెద్ద కొడుకుగా అందరినీ కాపాడుకుంటూ తన బాధ్యతను నిర్వర్తిస్తున్నారు

## ఆర్థిక సాయం అందించిన కాంగ్రెస్ నాయకులు..



సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్

మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో అత్యంత పేద కుటుంబం ఇల్లు కూడా లేని ఆర్థిక స్థోమత లేక కడుపేదరికంలో ఉంటూ తీవ్ర అనారోగ్యంతో మృతి చెందిన వయసు 35 సంవత్సరాలు అంత్యక్రియల సహాయర్థముగా కార్యకర్తల సహకారంతో రూ.8000 భార్య ఇద్దరు పిల్లలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్థిక సాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,మందుగుల బాలకృష్ణ,మహమ్మద్ అక్బర్ ఆలీ,రాసమల్ల యాదయ్య, ఏపూరి సతీష్,జక్కిడి చంద్రారెడ్డి,ఎర్రోళ్ల లింగస్వామి, చిలువేరు కృష్ణ,మాజీ ఉపసర్పంచ్ మైలారం రాములు, వార్డ్ మెంబర్ ఎండి ముస్తఫా ఖాన్,రాచకొండ రమేష్ బాబు,యూత్ కాంగ్రెస్ నాయకులు అందే నరేష్ యాదవ్,జక్కల శ్రీశైలం, గుండమల్ల మల్లేష్,బైకని నరేందర్,చెక్క కిరణ్,మీనుగు గోపాలు,కిష్టం దశరథ, బోయి నరసింహ, అబ్బనగోని వంశీ, బోయిని యాదయ్య,జక్క నాగ భూషణం,మమ్మద్ ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు

## బుగ్గ తండా కాచరాజుపల్లి గ్రామాలలో అటవీ శాఖ భూములను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ ::::



చందంపేట డిసెంబర్ 17 వార్త మిర్రర్ ::::

ఉమ్మడి చందంపేట, నేరేడుగొమ్ము మండలాలలో ఉన్న ఫారెస్ట్ భూములలో గత కొన్ని సంవత్సరాలుగా బుగ్గ తండా,కాచరాజు పల్లి ఆయా గ్రామల్లో ఉండే గిరిజనులు సాగు చేసుకుంటున్నా భూమిని ఇటీవల కాలంలో అటవీశాఖ అధికారులు అక్రమంగా ఆక్రమించుకొని ప్రకృతి వనాలను గా మార్చారు. సంవత్సరాల తరబడి సాగు చేసుకుంటున్న భూమిని అటవీశాఖ అధికారులు ఆక్రమించుకోవడం వల్ల గిరిజనులు పెద్ద ఎత్తున ధర్నాలు చేసి తమ భూములు తమ కావాలని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.. వాటిలో భాగంగా శనివారం నాడు నల్లగొండ జిల్లా జాయింట్ కలెక్టర్, డిటిడబ్లుఓ, ఎఫ్ డి ఓ, ఎఫ్ ఎస్ ఓ, దేవరకొండ ఆర్డిఓ లు రైతులు సాగు చేసుకుంటున్నటువంటి భూమిని పరిశీలించి వారికి సమన్వయం జరిగేలా చేస్తామని అధికారులు బుగ్గ తండ సర్పంచ్ పాపా నాయక్, ఎంపీటీసీ బిక్కు నాయక్,నాగు నాయక్,బాలు సమక్షంలో హామీ ఇచ్చారు.

## ముస్సిపాల్టీ లే అవుట్ స్థలాలను స్వాధీనం చేసుకోవాలని,అక్రమ కట్టడాలను కూల్చి వేయాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చిన కౌన్సిలర్ జక్కుల వీరయ్య



వార్త మిర్రర్ ప్రతినిధి డిసెంబర్ 17

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న మున్సిపాలిటీ లే అవుట్ స్థలాలను వెంటనే స్వాధీనం చేసుకోవాలని అలాగే అక్రమ నిర్మాణాలను కూల్చి వేయాలని 23 వ వార్డు కౌన్సిలర్ జక్కుల వీరయ్య,3వ వార్డు కౌన్సిలర్ కోతి సంపత్ రెడ్డి లు శనివారం హుజూర్ నగర్ ఆర్డీవో కార్యాలయానికి వచ్చిన జిల్లా కలెక్టర్ హేమంత్ పాటిల్ కేశవ్ కు వినతి పత్రం అందజేశారు ..

కలెక్టర్ కు ఇచ్చిన వినతి పత్రం లో హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో మున్సిపాలిటీ కి సంబంధించి 70 వేల గజాల లే అవుట్ స్థలం ఉన్నదని కొంత మంది రాజకీయ నాయకుల అండ దండల తో ఇట్టి స్థలాలను ఆక్రమించి అక్రమ కట్టడాలు కట్టారని తెలిపారు .ఈ మధ్య కాలం లో కొన్నిటిని కూల్చి స్వాధీనం చేసుకున్నారని,కానీ పక్కనే ఉన్న అక్రమ కట్టడాలను కూల్చకుండా అలానే వదిలేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు .అదే విధంగా స్థానిక వనం పాపారావు వెంచర్ లో 3 కోట్ల విలువ చేసే 3000 ల గజాల స్థలాల్లో ఉన్నటువంటి మున్సిపాలిటీ లే అవుట్ బోర్డులను తీసి వేశారని దానికి సంబంధించిన డాక్యుమెంట్లు మాయం చేశారనీ ఫిర్యాదులో ఆరోపించారు .ఈ విషయం పై ఆర్ డి ఎం ఏకు డి టి సి పికి ఫిర్యాదు చేయగా వారు విచారణ చేసిన స్థానిక కమీషనర్ పట్టించుకోవడం లేదని ఫిర్యాదు లో పేర్కొన్నారు ..వెంటనే ఆక్రమణకు గురి అయిన మున్సిపాలిటీ లే అవుట్ స్థలాలను స్వాధీనం చేసుకోవాలని అంతే కాకుండా అక్రమ కట్టడాలను కూల్చి వేయాలని కోరారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సుదగాని హరి శంకర్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్



యాదగిరిగుట్ట మండల కేంద్రంలో సాయి శివ ఫంక్షన్ హాల్ లో సైదాపురం గ్రామానికి చెందిన కొండం ఎల్లా గౌడ్ కుమార్తె మనిషా ప్రవీణ్ కుమార్ వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బిజెపి రాష్ట్ర నాయకులు సూదగాని హరిశంకర్ గౌడ్

## పలు శుభకార్యాలలో పాల్గొన్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే బాలు నాయక్



దేవరకొండ డిసెంబర్ 17 వార్త మిర్రర్ :

దేవరకొండ నియోజకవర్గ వ్యాప్తంగా పలు శుభకార్యాలకు హాజరై నూతన వధూవరులను అదేవిధంగా యువజన కాంగ్రెస్ నాయకులు ఎరుకుల అశోక్ గౌడ్ కుమారుడి మొదటి పుట్టిన రోజుకు హాజరై ఆశీర్వదించిన దేవరకొండ మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ప్రధాన కార్యదర్శి నేనవత్ బాలు నాయక్ ఈ కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ సిరాజ్ ఖాన్,డీసీసీ కార్యదర్శి వెంకటయ్య గౌడ్, వెంకటయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, దేవరకొండ మండల పార్టీ అధ్యక్షులు లోకసాని శ్రీధర్ రెడ్డి ,నేరేడుగొమ్ము మండల పార్టీ కార్యనిర్వాక అధ్యక్షులు పాపా నాయక్, కౌన్సిలర్ శ్రీను, సురేందర్ రెడ్డి,యువజన కాంగ్రెస్ నాయకులు వంశీ, మల్లయ్య, యన్ ఎస్ యు ఐ నియోజకవర్గం అధ్యక్షులు నేనావత్ కుమార్ నాయక్,రాజు గౌడ్, కోటి యాదవ్,ఎంపీటీసీ మోతిలాల్,సైదులు ,శరత్, నాయక్,ఖదీర్,సేవ,హనుమ, తదితరులు పాల్గొన్నారు...



## తీన్మార్ మల్లన్న బేషరతుగా శ్రీధర్ బాబు కి క్షమాపణ చెప్పాలి.

వార్త మిర్రర్ ప్రతినిధి కోరుట్ల 17.



మాజీ మంత్రి వర్యులు,మంథని శాసనసభ్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు పై తీన్మార్ మల్లన్న చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా తేదీ 17.12.2022 శనివారం రోజున కోరుట్లపట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నుండి కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు

ఎఆర్ అక్బర్ మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న నోరు అదుపులో ఉంచుకోవాలని, బిజెపి కి అమ్ముడు పోయిన తీన్మార్ మల్లన్న ,మాజీ మంత్రి వర్యులు,

మంథని శాసనసభ్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ని ఉద్దేశించి మాట్లాడే స్థాయి నీది కాదని,నిరంతరం ప్రజల కోసం పరితపించే నాయకులు శ్రీధర్ బాబు ని అన్నారు.తీన్మార్ మల్లన్న బేషరతుగా క్షమాపణచెప్పాలని,లేనియెడల శ్రీధర్ బాబు,అభిమానులు,తెలంగాణ రాష్ట్ర,ఉమ్మడి కరీంనగర్ జిల్లా ,కాంగ్రెస్ పార్టీ నాయకులు నిన్ను బయట తిరుగనివ్వరని హెచ్చరించారు.నీవు మాట్లాడిన మాటలను బే షేరతుగా వెనక్కు తీసుకోవాలని హెచ్చరించారు

## లక్ష్మి నరసింహాస్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు.



వార్త మిర్రర్ ప్రతినిధి కోరుట్ల 17.

రేగుంట గ్రామంలో కంటే సురేష్ (సుదర్శన్) మంగ దంపతులు వారి ఇంటి ఆవరణలో నిర్మించిన శ్రీ లక్ష్మి నృసింహ స్వామి ఆలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే విద్యా సాగర్ రావు విగ్రహ ప్రతిష్ట పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలోగ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు..



## బండి సంజయ్ పాదయాత్ర సక్సెస్... కెసిఆర్ గుండెల్లో గుబులు



బిజెపి మైనార్టీ మోర్చా స్వచ్ఛభారత్ విభాగం కన్వీనర్ అమీనా

హైదరాబాద్, వార్త మిర్రర్:

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పాదయాత్ర విజయవంతం కావడంతో ముఖ్యమంత్రి కేసీఆర్ గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని బిజెపి రాష్ట్ర మైనార్టీ మోర్చా స్వచ్ఛభారత్ విభాగం కన్వీనర్ అమీనా అన్నారు. కెసిఆర్ కుటుంబ అవినీతి పాలనపై రాష్ట్ర ప్రజలు ఆగ్రహంతో రగిలిపోతున్నారని ప్రత్యామ్నాయంగా బిజెపి వైపు చూస్తున్నారని ఆమె తెలిపారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బండి సంజయ్ పాదయాత్ర ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న అమీనా మాట్లాడుతూ... రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కారును ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. ధనిక రాష్ట్రమైన తెలంగాణను అప్పుల కుప్పగా మార్చిన ఘనత కేసిఆర్ దేనని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ మోర్చా అధ్యక్షుడు అప్సర్ పాషా, ప్రధాన కార్యదర్శి ముజీబ్, బిజెపి మైనార్టీ మోర్చా నాయకులు సైపుల్లా, భరత్, రహమతుల్లా, ఐజాక్ గజిని నితిన్, సైదులు, అన్వర్, పర్వేజ్ తదితరులు పాల్గొన్నారు .

## 29 మంది దళిత బంధు లబ్ధిదారులకు పంపిణీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 17

కల్వకుర్తి నియోజక వర్గం చారకొండ మండలం జూపల్లి గ్రామంలో దళిత బంధు కింద మంజూరైన 29 మంది లబ్ధిదారులకు పాడి పశువులను రైతులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్. జెడ్పీ చైర్మన్ బాలాజీ సింగ్. తర్వాత చారకొండ మండలం జూపల్లి గ్రామ మాజీ సర్పంచ్ జంగయ్య యాదవ్ ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాల వేసి వారు గ్రామానికి చేసిన సేవలను కొనియడిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అనంతరం గోకారం గ్రామ పరిధిలోని వంతెన పునరుద్ధన పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ .జెడ్పీ చైర్మన్ బాలాజీ సింగ్. ఈ కార్యక్రమంలో మండల గ్రామాల ప్రజా ప్రతినిధులు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## జనవాసల మధ్య ఉన్న డంపింగ్ యార్డ్ ని వెంటనే ఎత్తివేయాలి



బిఆర్ఎస్ పార్టీ యువజనవిభాగం జిల్లా నాయకులు జంతుక కిరణ్

అమనగల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 17

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని గుబ్బంగుట్ట (బి సి) బిసి కాలనీ లో ఉన్నటువంటి డంపింగ్ యార్డ్ ని వెంటనే ఎత్తివేయాలని బిఆర్ఎస్ పార్టీ యువజనవిభాగం జిల్లా నాయకులు జంతుక కిరణ్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన డంపింగ్ యార్డును పరిశీలించారు. అనంతరం జంతుక కిరణ్ మాట్లాడుతూ మున్సిపాలిటీ కార్యవర్గం అనాలోచిత నిర్ణయాలతో కొన్ని లక్షల రూపాయలు వెచ్చించి జనవాసల మధ్య డంపింగ్ యార్డ్ నిర్మించారని దీని నుండి వెదజల్లే వాసన వలన ఆ కాలనీలో నివసిస్తున్న ప్రజలు అనేక అనారోగ్యాల పాలయ్యారు అని వెంటనే డంపింగ్ యార్డ్ ఎత్తివేసి జనవాసలకు దూరంగా నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు.



# పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న జడ్పీ ఇంచార్జ్ చైర్మన్ బాలాజీ సింగ్ టాగూర్








మండలాల ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 17

నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మున్సిపాలిటీ, కల్వకుర్తి, చారకొండ,మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

1) జూపల్లి గ్రామంలో దళిత బంధు పథకం ద్వారా అర్హులైన హక్కుదారులకు (25) యూనిట్ల పాడి పశువుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

2) తాండ్ర గ్రామ ( జడ్పీహెచ్ఎస్) జిల్లా పరిషత్ హై స్కూల్ కు తరగతి గదుల రిపేర్ కొరకై 3 లక్షల రూ "లు జడ్పీ నిధుల నుంచి మంజూరైన ప్రొసీడింగ్స్ ను సర్పంచ్ సుశీల ఈశ్వరయ్య కి అందజేశారు.

3) కల్వకుర్తి మున్సిపాలిటీ తిలక్ నగర్ వాస్తవ్యులు సోదరుడు మల్లేష్ యాదవ్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

4)జూపల్లి గ్రామ మాజీ సర్పంచ్ క్రీ ,,శే నకినమోని జంగయ్య యాదవ్ ప్రథమ వర్ధంతి పురస్కరించుకొని ఆవిష్కరించిన విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా స్థానిక శాసనసభ్యులు జైపాల్ యాదవ్, వారితోపాటు

## దివిస్ లాబొరేటరీస్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం




**చౌటుప్పల్ వార్త మిర్రర్ :**

చౌటుప్పల్ మండలం పెద్ద కొండూరు గ్రామంలో దివిస్ లబోరేటరీస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కాయితి రమేష్ ప్రారంభించడం జరిగింది. కాయితి రమేష్ మాట్లాడుతూ దివిస్ నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరం ఎంతగానో ఉపయోగకరమని,గ్రామస్థుల ఆరోగ్యం కోసం పాటుపడుతున్న దివిస్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. సుమన్ కళ్యాణ్ డా. జయంత్ కుమార్ డాక్టర్ల బృందం వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో దివిస్ ఇంచార్జ్ వల్లూరి వెంకట రాజు,సాయికృష్ణ,సత్యనారాయణ, వైద్యసిబ్బంది,ఏ ఎం ఎం,ఆశావర్కర్లు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్లో ఇంట్లో పత్తి దగ్ధం



**పీఏపల్లి డిసెంబర్ 17 వార్త మిర్రర్**

పీఏపల్లి మండలం పడమటి తండా గ్రామంలో షార్ట్ సర్క్యూట్ తో ఇంట్లోని పత్తి, ఇతర వస్తువులు దగ్ధమయ్యాయి. పడమటి తండా గ్రామానికి చెందిన రమావత్ రవి రాత్రి భోజనం చేసి ఇంట్లో భార్య పిల్లలతో వేరే గదిలో నిద్రిస్తుండగా పత్తి వేసిన గదిలో షార్ట్ స ర్క్యూట్ తో 5 క్వింటాల పత్తి,ఫ్రీజ్, వ్యవసాయ భూమి పాసు పుస్త కాలు, కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు,5000 రూపాయల నగదు కాలి బూడిద అయ్యాయి. బాధితుడి ఫిర్యాదు మేరకు గుడిపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు

## రోటరీ క్లబ్ ఆఫ్ బొంబాయి నార్త్ చారిటీ ద్వారా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పైడిమడుగు కు 43" ఆండ్రాయిడ్ టీవీ బహుకరణ.






**వార్తమిర్రర్ ప్రతినిధి కోరుట్ల 17.**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పైడిమడుగు నందు తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం శనివారం రోజున జరిగింది. ఇట్టి సమావేశంలో విద్యార్థుల హాజరు పై, విద్యార్థుల ప్రగతి పత్రాలపై చర్చ, అదేవిధంగా గత సమావేశంలో జరిగిన అంశాలపై చర్చ జరిగినది 10వ తరగతి విద్యార్థులకు మార్చిలో జరిగే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలపై అవగాహన సదస్సు పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు సబ్జెక్టు వారిగా పది %+.ూ.ూ%. సాధించే దిశగా పలు సూచనలు ఉపాధ్యాయులు చెప్పడం జరిగింది.

ఇట్టి సమావేశంలో గ్రామ వాస్తవ్యులు ఆడెపు శివరాములు సహకారంతో రోటరీ క్లబ్ ఆఫ్ బొంబాయి నార్త్ చారిటీ ట్రస్ట్ ముంబై ద్వారా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పైడిమడుగు కు డిజిటల్ బోధనకై ఉపయోగపడే 43 ఇంచుల ఆండ్రాయిడ్ టీవీ ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అయినా అంబటి వెంకటరాజం కి పైడిమడుగు గ్రామ వాస్తవ్యులు గాజంగి నగేష్ బండి భూమేశ్వర్ ద్వారా అందించడం జరిగింది .

43 " ఆండ్రాయిడ్ టీవీ బహుకరణ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి వెంకటరాజం ,

రోటరీ క్లబ్ ఆఫ్ ముంబై నార్త్ సభ్యులకు పాఠశాల తరపున కృతజ్ఞతలు తెలిపారు .

సమావేశంలో పాఠశాల కమిటీ అధ్యక్షులు ఆడెపు గణేష్ పోస సభ్యులు, ఆడెపు రవికుమార్, విద్యార్థుల తల్లిదండ్రులు సమావేశం కు హాజరైనారు .

ఇట్టి కార్యక్రమానికి హాజరైన తల్లిదండ్రులకు విద్యాసంబంధ విషయాలపై ప్రధానోపాధ్యాయులు, అంబటి వెంకటరాజం ఉపాధ్యాయులు, విద్యార్థుల ప్రగతికై,

పలు సూచనలు తల్లిదండ్రులకు అందించారు.

## వైస్ షర్మిల పుట్టినరోజు వేడుకలు.



**వార్త మిర్రర్ ప్రతినిధి కోరుట్ల 17.**

కోరుట్ల పట్టణంలో వైస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైస్ షర్మిల రెడ్డి పుట్టినరోజుసందర్భగాజగిత్యాల జిల్లా అధ్యక్షులు కోరుట్ల నియోజవర్గ ఇంచార్జి చెదలు సత్యనారాయణ అద్వరియంలో కేక్ కట్ చేసినారు అనంతరం మ్హాతృ సాస్కృతి అనాధ ఆశ్రమం లో స్వీట్ లు పండులు పంపిణీచేసి సంబరాలు చేసుకున్నారు ఈటి కార్యక్రంమలో బొలిశెట్టి శశి కుమార్, వంగ సంతోష్ చెదలు రుతిక్, తరి ఉదయ్, రంజిత్. తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి ఉప్పల చారి టబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం

**తలకొండ పల్లి వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 17**




రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన సిరిగని అంజమ్మ అనే మహిళ అనారోగ్యంతో బాదపడుతూ ఈరోజు తెల్లవారుజామున మరణించడం జరిగింది. ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్ ద్వారా విషయం తెలుసుకున్న స్థానిక జడ్పిటిసి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ ఉప్పల వెంకటేష్ దహన సంస్కారముల నిమిత్తం 3000 రూపాయలు అలాగే ఎంపిపి 2000 కలిపి మొత్తం 5000 రూపాయలు ఆ కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది ఎల్. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ మల్లేష్,వార్డ్ మెంబర్ శ్రీనివాస్,నాయకులు మాధవరెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,తిరుపతయ్య,కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు

## బీసీలపై కపట ప్రేమ కనబరుస్తున్న తెలంగాణ సర్కార్..

**నల్లగొండ జిల్లా వార్త మిర్రర్...**




బీసీల రాజకీయ చైతన్యమే లక్ష్యంగా త్వరలో రాష్ట్ర వ్యాప్త పర్యటనకు సిద్ధం..

దాసు సురేశ్ , కన్వీనర్ –బీసీ రాజ్యాధికార సమితి

గడిచిన డెబ్భై ఏండ్లలో ఎన్నడూ లేని విధంగా తెలంగాణ ప్రభుత్వ హయాంలో బీసీలు నష్టపోయారని బీసీ రాజ్యాధికార సమితి కన్వీనర్ దాసు సురేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు ..ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని మురళీధర్ రావు కమిషన్ సూచనల మేరకు అప్పటి ఎన్టీఆర్ ప్రభుత్వం స్థానిక సంస్థల బీసీ రిజర్వేషన్ లు 44% శాతనికి పెంచిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు, అయితే శాస్త్రీయమైన నివేదిక లేదన్న కారణంతో తిరిగి బీసీ రిజర్వేషన్ లను 34% శాతానికి కుదించగా సమగ్ర కుటుంబ సర్వే ఆధారంగా తెలంగాణలో సర్కారు స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్ లను 52% శాతనికి పెంచాల్సింది పోయి బీసీ రిజర్వేషన్ లను 22% శాతానికి కుదించడం కెసిఆర్ ప్రభుత్వపు ఘనతే అని దాసు సురేశ్ విమర్శించారు..ఇది సరిపోదు అన్నట్టు బీసీల రిజర్వేషన్ శాతాన్ని ఏ మాత్రం పెంచకుండా 2017 లోనే బీసీ జాబితాలనుండి తొలగించిన ఆంధ్ర ప్రాంతపు మూలాలున్న 26 కులాలను తిరిగి బీసీలలో కలిపి బీసీలను దగా చేసే ప్రయత్నాలు కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్నదని మండిపడ్డారు.

బీసీ కార్పొరేషన్లకు, ఫెడరేషన్లకు ఎనిమిదేళ్లుగా పాలక మండళ్లు లేకుండా చేసి ఈ ప్రభుత్వం బీసీల నాయకత్వాన్ని నట్టేట ముంచిందన్నారు ..

పక్క రాష్ట్రాలైన తమిళనాడు,ఛత్తీస్గడ్, జార?ండ్ రాష్ట్రాల మాదిరిగా జనాభా మేరకు తెలంగాణాలో రేజర్వేషన్లు పెంచే ప్రయత్నం చేయకుండా రానున్న ఉద్యోగ నోటిఫికేషన్లలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అమలు పరచడానికి ప్రభుత్వం ఉత్సుకత ప్రదర్శిస్తుందని మండిపడ్డారు..

ఎనిమిదేళ్లుగా గ్రూపు 1 నోటిఫికేషన్లు ప్రకటించకుండా ఉండడం ఏ మేరకు సమంజసమో ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు.. సబ్సిడీ రుణాలకోసం దరఖాస్తు చేసుకున్న ఐదు లక్షల డెబ్భై ఆరు వేల మంది బీసీ లకు న్యాయం జరిగేది ఇంకెన్నడని ప్రశ్నించారు.. తెలంగాణలోని బిసి సంక్షేమ హాస్టళ్లలో మూడు సంవత్సరాలుగా ఫీజు రియంబర్స్మెంట్ ,స్కాలర్షిప్ లు అందించకుండా విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు..

బీసీలకు ఆత్మగౌరవ భవనాలు అంటూ వారిని అమాయకులుగా మార్చి బీసీ లను మోసగించే ప్రయత్నాన్ని కెసిఆర్ చేస్తున్నారని, బీసీలకు ఆత్మగౌరవ భవనాలతో బాటు ప్రగతి భవన్ లో కూడా వాటాకై ఉద్యమిస్తామన్నారు.. బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలకు చాటి చెబుతూ బీసీలు అధికారంలోకి వచ్చే విధంగా త్వరలోనే రాష్ట్ర వ్యాప్త పర్యటనకు చేపట్టనున్నామని సురేష్ మీడియాకు తెలిపారు

## విద్యార్థులకు మున్సిపల్ కమిషనర్ చేతుల మీదుగా ప్రైజ్ లు డిస్ట్రిబ్యూషన్ చేశారు.

**వార్త మిర్రర్ ప్రతినిధి కోరుట్ల 17.**



స్వచ్ఛ సర్వేక్షన్-2023 లో భాగంగా ఐబి రోడ్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వ్యాసరచన మరియు డ్రాయింగ్ కాంపిటేషన్ నిర్వహించడం జరిగింది. అంతేకాకుండా దీనిలో పాల్గొన్న విద్యార్థులకు మున్సిపల్ కమిషనర్ చేతుల మీదుగా ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, మెప్మ సి ఓ శివ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.




## దివిస్ లాబొరేటరీస్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**చౌటుప్పల్ వార్త మిర్రర్ :**




చౌటుప్పల్ మండలం పెద్ద కొండూరు గ్రామంలో దివిస్ లబోరేటరీస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కాయితి రమేష్ ప్రారంభించడం జరిగింది. కాయితి రమేష్ మాట్లాడుతూ దివిస్ నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరం ఎంతగానో ఉపయోగకరమని,గ్రామస్థుల ఆరోగ్యం కోసం పాటుపడుతున్న దివిస్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. సుమన్ కళ్యాణ్ డా. జయంత్ కుమార్ డాక్టర్ల బృందం వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో దివిస్ ఇంచార్జ్ వల్లూరి వెంకట రాజు,సాయికృష్ణ,సత్యనారాయణ, వైద్యసిబ్బంది,ఏ ఎం ఎం,ఆశావర్కర్లు, గ్రామప్రజలు పాల్గొన్నారు.